VISALAANDHRA Phone No. 5301 ★ ★ Regd No. 203

ఉదయం

విశాలాంధ్ర

విశాలాంధ్ర

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4.82	రు. 5.00
3 నెలలకు	13.86	15.00
6 నెలలకు	27.72	30.00
సంవత్సరమునకు	55.44	60.00

దినపత్రిక 15 పైసలు

ఆదివారం సంచిక 18 పైసలు

చందావివరాలు

సంపుటి 21 సంచిక 90

విజయవాడ 26-6-71 శనివారం

4 పేజీలు 15 పై.

203612

ఓవర్ డ్రాఫ్ట్‌ల చెల్లింపుకై సహాయం

కేంద్రాన్ని ఆంధ్రప్రభుత్వం అర్థించినట్లు చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 25

ఆంధ్రప్రదేశ్ రిజర్వు బ్యాంకువద్ద నుండి యీనెల 18 వ తేదీ నరకు తీసుకున్న ఓవర్‌డ్రాఫ్టులు రు. 39.82 కోట్లకు పెరిగాయనీ, యీ ఓవర్ డ్రాఫ్టులు చెల్లించేందుకు సహాయం యివ్వవలసిందిగా ఆంధ్రప్రభుత్వం కేంద్రాన్ని అడిగినట్లు అర్థికమంత్రి శ్రీవై.బి. చావన్ నేడు లోక్‌సభలో వ్రాతపూర్వకంగా సమాధానం యిచ్చారు. ఇంకా యీ సమస్యపై ఎట్టి నిర్ణయం తీసుకోలేదని కూడా ఆయన చెప్పారు.

బంగ్లా ప్రజలు ఆమోదించే రాజకీయ పరిష్కారావశ్యకత

సోవియట్, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ తదితరదేశాల అభిప్రాయాలపై పార్లమెంటులో స్వరణ్‌సింగ్ ప్రకటన

తక్షణం సైనిక చర్యలు ఆపాలని తాను కలుసుకొన్న నాయకులు స్పష్టీకరించినట్లు విదేశాంగ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 25

తూర్పు బెంగాల్‌లో మామూలు పరిస్థితి నెలకొల్పడానికి అక్కడి ప్రజలకు ఆమోదయోగ్యమైన రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడ మొక్కటే మార్గమన్న భావంతో తాను పర్యటించిన అన్ని విదేశాలు ఏకీభవిస్తున్నాయని తూర్పు పార్లమెంట్ ఉభయసభల్లో విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ ఉద్ఘాటించారు.

బంగ్లాదేశ్ సమస్యకు సైనిక తర్యపరిష్కార మార్గం కాదనీ, బంగ్లాదేశ్‌లో సైనిక తర్యలు వెంటనే ఆపాలని విదేశాలు భావిస్తున్నట్లు వారితో తాను జరిపిన చర్చలద్వారా తెలుసుకున్నామని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

మాస్కో, బాన్, పారిస్, అట్టావా, న్యూయార్క్, వాషింగ్టన్, లండన్ నగరాలలో తాను చేసిన పర్యటనపై విడుదలచేసిన ప్రకటనలో ఆయన పైవిధంగా పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌నుంచి 60 లక్షల మంది శరణార్థులు రావడంవల్ల భారతదేశం దుర్భరమైన భారం మోస్తున్నదన్న విషయాన్నీ, ఈవిషయంలో భారతదేశానికి ప్రపంచదేశాలు అర్థిక సహాయం చేయవలసిన అవసరంవుందన్న విషయాన్ని కూడా ప్రపంచ దేశాలు గుర్తించాయని ఆయన అన్నారు.

1. తూర్పు బెంగాల్ నుంచి భారత్‌లోకి వచ్చే శరణార్థుల రాకను ఆరికట్టాలి.
2. శరణార్థులు తిరిగి స్వగృహాలకు చేరడానికి అనువైన పరిస్థితులు సృష్టించాలి.
3. ప్రస్తుత పరిస్థితి శాంతి భద్రతలకు ప్రమాదకరంగా పరిణమించవచ్చని. అని

(మిగతా 8 వ పేజీలో)

సోమవారం చర్చ

న్యూఢిల్లీ, జూన్ 25

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా, బంగ్లాదేశ్ సమస్యపై లోక్ సభలో వచ్చే సోమవారం చర్చ జరుగుతుంది.

ఈ సమస్యపై పూర్తి చర్చ జరగాలని కాంగ్రెస్ సభ్యులతో సహా అన్ని ప్రతిపక్షాల డిమాండ్‌ను స్పీకర్ అంగీకరించారు. పోను కారంమంతా ఈ సమస్యపై చర్చ జరిపేందుకు స్పీకర్ శ్రీ ధిల్లాన్ అంగీకరించారు.

విదేశాలలో తాను జరిపిన పర్యటనపై విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన చేసిన అనంతరం 30 నిముషాల పాటు శ్రీవాజపేయ్ మాట్లాడిన అనంతరం బంగ్లాదేశ్‌పై వివిధ దృక్కోణాలనుంచి పూర్తి చర్చ జరుగుతున్న నిర్ణయం ప్రకటించబడింది.

మంత్రి ప్రకటనపై వివిధ పక్షాల నాయ

(మిగతా 3వ పేజీలో)

కలకత్తా బంద్

యూత్ కాంగ్రెస్ నాయకుని హత్యకు నిరసనగా

కలకత్తా, జూన్ 25

యూత్ కాంగ్రెస్, భద్రతారక్షక్ ఏలుపై నేడు కలకత్తా బంద్ విజయవంతంగా జరిగింది.

తూర్పు కలకత్తాలోని బెలియఘట ప్రాంతంలో తన నివాస గృహంలోవున్న మధ్యకలకత్తా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నారాయణ్‌కౌర్ హత్యకు నిరసనగా ఈ బంద్‌కు పిలుపునిచ్చారు.

షాపులు, మార్కెట్లు మూసివేయబడినవి. ట్రాములు, బస్సులతోసహా వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

అయితే బంద్‌నల్ల తూర్పు రైల్వేలోని సీల్దా డివిజన్‌లో రైళ్ళ రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగలేదు.

విమానాల రాకపోకలను కూడా ఎయిర్ లైన్స్ రద్దుచేసింది.

రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతున్న బియ్యం ధర

రాజమండ్రి, పెద్దాపురం పట్టణాలలో కటకట

రాజమండ్రి, జూన్ 23

కేంద్ర బడ్జెటు అనంతరం నిత్యవసరాల వస్తువులతో పాటు యిటీవల బియ్యం, పప్పు రోజులుగా బియ్యం ధర విపరీతంగా పెరగటంతో సామాన్యులకు మరింత బరువై పోయింది.

రాజమండ్రి మార్కెట్‌లో గత వారం, పది రోజులుగా బియ్యం ధరలు క్రింది విధంగా వున్నాయి.

బోదన్ బస్తా పాతధరం రు. 92 లు, ప్రస్తుతం రు. 98 లు వుంది. రు. 100 లున్న అప్పుడప్పు రు. 112 లు, రు. 95 లున్న కొయంబత్తూరు. 105 లు, రు. 105 లున్న ఎన్. ఎల్. ఓ రు. 115 లు, వున్నాయి

ఇంతేగాక మిషమసూరి రు. 150 లు నుండి రు. 180 లకు, కందులు రు. 100 లు నుండి రు. 110 లకు, శనగలు బస్తాకు రు. రేలు పెరిగాయి. కొబ్బరినూనెకూడా ధర పెరిగింది.

ఈ ధరల పెరుగుదలతో ఉద్యోగులు, కార్మికులు, ఇతర సామాన్యప్రజలు కటకట లాడుతున్నారు.

దానికితోడు రాజమండ్రి, రామచంద్రపురం తాలూకాలలో దాళ్వా పంటలు ఒక్కమారిలావంగడం మినహా యితర ధాన్యం రకాలు విపరీతంగా దెబ్బతిన్నాయి. ఎకరానకు

(మిగతా 3 వ పేజీలో)

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించాలి

జయప్రకాశ్ విజ్ఞప్తి

కౌలాలంపూర్, జూన్ 25

తూర్పుబెంగాల్ సంక్షోభంలో తలెత్తి తీసుకోవలసిన సరయిన చర్య బంగ్లాదేశ్ గుర్తించడమేనని విద్యావేత్త నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు అన్నారు.

దీని అర్థం పాకిస్తాన్ గుర్తింపును రద్దు చేయడం, పాకిస్తాన్‌తో రాజ్య సంబంధాలు రద్దు కావడం. అయితే దీనివలన ప్రాణాలు రక్షించబడతాయి అని శ్రీ నారాయణ్ అన్నారు.

పాకిస్తాన్‌తో యుద్ధంవలన కొంతనష్టం వున్నది. అయితే అటువంటి చర్య తీసుకున్నట్లయితే అంతకన్న వేసినంత నష్టమే వుంటుంది అని అన్నారు.

మలేషియా ప్రాతినిధ్యం, పేదరాష్ట్రాల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

తూర్పుబెంగాల్ శరణార్థుల సమస్యవలన భారత్ ఎదుర్కొంటున్న పరిస్థితిని శ్రీ జయప్రకాశ్ అంతకుముందు మలేషియా ఉప ప్రధాని టూన్ ఇస్మాయిల్‌కు వివరించారు.

ప్రజాతంత్ర వ్యతిరేకమైన ఆంతరంగిక భద్రత బిల్లు

రాజ్యసభలో శ్రీ యన్. కె. కృష్ణన్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 25

ఆంతరంగిక భద్రతా బిల్లు ప్రజాతంత్ర వ్యతిరేకమైనదని అని ఈ రోజు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎన్. కె. కృష్ణన్ విమర్శించారు.

ఆంతరంగిక భద్రతా బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ, దీనివలన విస్తరణకు అధికారులకు విస్తృత అధికారాలు లభిస్తాయని పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులను కంట్రోలు చేయాలని ప్రభుత్వం భావించిన అటువంటి చట్టం అవసరంలేదు. వారి సమస్యను ఎదుర్కొనేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

మంత్రి సమాధానం

నాలుగు గంటలసేపు బిల్లుపై జరిగిన చర్చకు హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ సమాధానమిస్తూ ఆంతరంగిక భద్రత బిల్లుకు ప్రతి రెండు సంవత్సరాలకు ప్రభుత్వం పొడిగిస్తుందని హామీనిచ్చారు. ఆంతరంగిక భద్రత చట్టం పై దేశంలో ఎలా చేస్తున్నదనే దానిపై పార్లమెంటుకు ప్రతి సంవత్సరం వివరాలు తెలియచేయటం జరుగుతుందని అన్నారు.

ఆంతరంగిక భద్రత చట్టం కాలపరిమితి రెండు సంవత్సరాలే వుండాలనే డిమాండ్‌ను మంత్రి త్రోసిపుచ్చారు.

చట్టాన్ని రద్దు చేసేందుకు, సవరించేందుకు పార్లమెంటుకు అధికారం వున్నదని అన్నారు. ప్రజాతంత్ర వ్యవస్థకు ప్రమాదం ఏర్పడినప్పుడు ప్రభుత్వం దానిని రక్షించేందుకు న్యాయ సంబంధమైన అంశాలు విధించవలసి వుంటుందని పేర్కొన్నారు. అవసరమయితే చట్టాన్ని సవరించే అవకాశాలను త్రోసి పుచ్చలేనని అన్నారు.

చట్టాన్ని దాని దాత్పర్యం ఉపయోగించటం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు.

చర్చలో పాల్గొన్న కాంగ్రెసు సభ్యులు శ్రీ అక్బర్ అలీ ఖాన్ బిల్లును బలపరిచారు. అయితే ముఖ్యమైన యీ సమస్యపై ప్రభుత్వం ప్రతిపక్షాలతో సంప్రదించి వుండవలసిందని అన్నారు.

కొత్తగా శాసనాన్ని చేయవలసిన అవసరంలేదని యస్. యస్. పి. సభ్యులు శ్రీ గోపనపల్లి అన్నారు. ప్రస్తుతం వున్న చట్టాలతోనే ఆంతరంగిక భద్రతను కాపాడవచ్చునని ఆయన అన్నారు.

బిల్లును ఉపసంహరించ వలసిందిగా డి. యం. కె. సభ్యులు శ్రీ టి. విల్లాలన్ ప్రభుత్వాన్ని కోరారు.

మార్క్సిస్టు సభ్యులు శ్రీ నిరేన్ హైదీ బిల్లును వ్యతిరేకిస్తూ అధికారపార్టీ పోలిసు పెట్రరిదాన్ని రాజ్యాంగ పద్ధతుల ద్వారా ప్రవేశపెట్టాలని చూస్తున్నదని అన్నారు.

రాజకీయ పరిష్కారం కుదరకపోతే తీవ్ర చర్యలు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో స్వరణ్ సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 25

బంగ్లాదేశ్ ప్రజలకు ఆమోదయోగ్యమైన రాజకీయ పరిష్కారం లభించని పక్షంలో భారతదేశం తర్య తీసుకోవలసిన అవసరం ఏర్పడుతుందని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నెడిత్పల హెచ్చరించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హెచ్చరించారు.

కడగండ్ల పాలవుతున్న అక్కడి ప్రజలను చూస్తూ మనం నిస్సహాయంగా వుండజాలము. అక్కడి పరిస్థితి మన సరిహద్దు భద్రతకే కాక, మన భవిష్యత్తుకే ప్రమాదకరం

(మిగతా 3వ పేజీలో)

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన?

న్యూఢిల్లీ, జూన్ 25

పశ్చిమబెంగాల్‌లో త్వరలో రాష్ట్రపతి పాలన విధించే అవకాశం వున్నదని యు. యన్. ఐ. విలేకరి తెలియచేస్తున్నారు.

రాష్ట్ర శాసనసభను రద్దు చేయించడం వలనిగా ముఖ్యమంత్రికి పశ్చిమబెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ వర్గాలకు యిబ్బందులు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

శాసనసభ బడ్జెట్టు సమావేశం సోమవారం జరుగుతుంది. యీ విషయమై చర్చించి, తుది నిర్ణయం చేసేందుకు బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ వెంటనే సమావేశమవుతుంది.

ప్రధానమంత్రితోను, యితర సీనియర్ నాయకులతోను చర్చించి జరిపిన ఉపముఖ్యమంత్రి శ్రీ అజయసింగ్‌నహార్ అధిష్ఠానవర్గ నిర్ణయాన్ని లెజిస్లేచర్ పార్టీకి తెలియచేస్తారు.

శ్రీ నహార్, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రేలు యీ రోజు సాయంత్రం కలకత్తా బయలుదేరి వెళ్ళారు.

పట్నాయక్‌కు మరణశిక్ష ధృవీకరణ

హైదరాబాద్, జూన్ 25

విశాఖపట్టణం జిల్లా కోయూరు గ్రామం దూస్వామి అప్పల నరసింహాలను హత్య చేసిన సందర్భంగా పిల్లిన శేషులో మొదటి ముద్దాయి అయిన శ్రీ నాగభూషణం పట్నాయక్‌కు సెషన్స్‌కోర్టు విధించిన మరణశిక్షను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ధృవీకరించింది.

ఇదే కేసులోని మిగిలిన ముద్దాయిలకు సెషన్స్‌కోర్టు విధించిన మరణ శిక్షను హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించింది.

నారాయణ అనే మరో ముద్దాయికి హైకోర్టు తీర్పులో పర్యవసానగా ప్రకటించింది.

అదే కేసులోని శ్రీ శేషయ్యరావుకో సహా మరో 8 మంది ముద్దాయిలకు క్రింది కోర్టులో విధించిన యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు ధృవీకరించింది.

ముద్దాయిల తరపున న్యాయవాదులు రావు వింగారెడ్డి, రాని సుబ్బారావు, కొట్టిడి నరసింహం, దాలిరెడ్డి, వెంకటేశ్వర్లు, పి. పట్నాయక్, రామచంద్రరావు వాదించారు.

అభ్యంతరాలు తెలిపే గడువు

పర్యీసుల ఏకీకరణపై

హైదరాబాదు, జూన్ 24

పర్యీసుల ఏకీకరణ విషయంలో ఉద్యోగులెవరికైనా అభ్యంతరాలు వుంటే యీ నెలాఖరులోగా తెలియచేయవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడొక అధికార పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

ముల్లు గుచ్చుకున్నాదో
ముల్లు తీసి ముద్దుచేసి
ముల్లు చేద్దురు బి బావా!

దండాత్వవిక్రమ
సిసింద్రీ చిట్టిబాబు

నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి
సమర్పణ: టి.ఎల్.బాబు
దర్శకత్వం: ఎ సంజీవి

లక్ష్మి పిలింస్ రిలీజ్

సంగీతం: లక్ష్మీకాంత్-ప్యారేలాల్

LAKSHMI

పిల్లలూ-పెద్దలూ అందరూ చూడతగిన పంచరంగుల చిత్రం!

"లోకములన్నీ వెలిగించుదేవా!
నా కనువెలుగే తొలగించేవా?
ఉదయించకువలె! ఓ సూర్యదేవా!"
సూర్యోదయాన్ని
నిలిపివేసిన మహాపతివ్రతాథ!

సతీ అనసూయ

కలర్

దాసరి నారాయణరావు

ఎన్నో ఆలోచిస్తాం
పెళ్లికి ముందూ
బళ్లో చేరే ముందూ!

అంతేగాని మాటలకే - ఎవరు బోల్తాపడరుగదా! అందుకే నేస్తం! - ఇదుగో వాస్తవం!

1971 మార్చి పరీక్షా ఫలితాలు - మెట్రిక్ I క్లాసు: 6505.ఎ 6784 6858 6923 6965 7105 7115 7147 7148 7150 7157 7164 7172 7173 7253 7472

క్లాసు II: 6606 6693 6813 6836 6875 6878 6925 6927 6933 6947 695[illegible] 7026 7081 7089 7098 7099 7110 7124 7134 7153 7163 7176 7274 7283 7308 7337 7470 7474 973 1205

III క్లాసు 54 మంది

ప్రీయూనివర్శిటీ I క్లాసు: 4563 4579 4594 4601 5354 5637

II క్లాసు: 1270 4430 4437 4491 4534 4560 4573 4581 4585 4599 4616 4625 4627 4632 4634 4635 4641 5320 5334 5351 5348 5350 5553 5568 5602 5611 5612 5618 5623 5634 6165 6183 6184 6186 9016 9479 9801 10386 12347 13202

III క్లాసు 68 మంది ఏ పరీక్ష కైనా, ఎప్పుడైనా, ఎవరికైనా అవసరమయితే ఒక కార్డు వ్రాయండి

ఫోన్స్: 20917, 21192

రవి కళాశాల

డైరక్టర్: సి.వి.ఎన్. ధన్ M.A.

బ్రాడీపేట — గుంటూరు-2

Gemini

కేంద్రమంత్రి
శ్రీమతి నందినీశతపథి
సన్మానము

విజయవాడలో ఈ నెల 26 వ తేదీ మధ్యాహ్నం 12-30 గంటలకు కేంద్ర సమాచార అండ్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రిణి శ్రీమతి నందినీశతపథి గారికి మేము చేయదలచిన సన్మానము యథాప్రకారంగా జరుగును. గనుక ఆహ్వానితులందరూ తప్పక విచ్చేయ గోరుచున్నాము.

విజయవాడ-3
25-6-1971

ఇట్లు
ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్

టార్గెట్
దిట్టలకు దీటు



ఒక టార్గెట్ వెలిగించండి. మొదటి పిల్పులోనే...ప్రతి పిల్పులోనూ...పొగాకు కమ్మదనంలోను, ఘుమాయింపులోను మీరు ఆశించిన లక్ష్యాన్ని అందుకుంటారు. అవును, పొగ త్రాగే వారికి మాత్రమే మరా ఇవ్వటమే టార్గెట్ లక్ష్యం.

నేడే వాడండి...చవి చూడండి

గోల్డన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ ■ భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT(LG)-101 TEL

విశాలాంధ్ర

1971 జూన్ 26 శనివారం

తీవ్ర ఆశాభంగం

నాలుగున్నర లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు తాత్కాలికంగా కరువుభత్యం పెంచుతూ వెలువడిన ప్రభుత్వ ప్రకటన తీవ్ర ఆశాభంగం కలిగించింది.

అపూర్వ ఐక్యతను ప్రదర్శించి 56 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మెను నిర్వహించిన ఉద్యోగులు, కార్మికుల ఆశను అడియాస చేసింది ప్రభుత్వం. ఉద్యోగులు కనీసం 10 రూపాయల హెచ్చింపును కోరారు. ప్రభుత్వం మాత్రం రు. 6. పెంచింది.

జంటనగరాలలో నివసించే ఉద్యోగులకు నగర పరిహార అలవెన్సు రు. 2 చొప్పున పెంచారు ఇంతవరకు మూలవేతనం పైనే ఇంటి అద్దె అలవెన్సు ఇస్తున్నారు. ఇప్పుడు కరువుభత్యంలో 75 శాతాన్ని మూలవేతనానికి కలిపి లెక్క-గట్టడానికి నమ్మతించింది. ఇప్పటివరకు నెలకు రు. 320 పొందుతున్న ఉద్యోగులకే ఇంటి అద్దె అలవెన్సు వర్తించగా ఇకమీదట వెయ్యి రూపాయలు వేతనం పొందేవారి వరకు వర్తిస్తుంది. ఇది రు 75 కి మించదు 50 వేలు అంతకు మించిన జనాభాగల పట్టణాలలోని ఉద్యోగు అందరికీ పై సూత్రం ప్రకారం ఈ అలవెన్సు లభిస్తుంది

గ్రామాధికార్లు, గ్రామ సేవకులకు అదనంగా రు. 3 లు మాత్రమే లభిస్తుంది.

ఈ హెచ్చింపువల్ల, గతంలో స్కేళ్ళలోని అవకతవకలను సరిదిద్దడంవల్ల ప్రభుత్వానికి వాలీనా రు. 6 కోట్లు అదనంగా వ్యయమౌతుంది.

తలసరి 6 రూపాయల - హెచ్చింపు వల్ల ఎస్. జి ఓ. లు ఉపాధ్యాయులు, మున్సిపల్, పంచాయతీరాజ్ సిబ్బందికి లభించేది రు. 5 కోట్లు పైచిలుకు మాత్రమే. ఇంటి అద్దె అలవెన్సుకు రు. 50 లక్షలు, నగర అలవెన్సుకు రు. 15 లక్షలు అవుతుంది. ఈ అలవెన్సుల్లో ఎక్కువశాతం ఎక్కువ వేతనాలుపొందుతున్న ఉద్యోగులకేలభిస్తుంది. నాయకులతో చర్చల సందర్భంగా రు. 5.5 కోట్ల సహాయానికి ఆర్థిక మంత్రి అంగీకరించారు. గ్రామోద్యోగులకు వెయ్యిరూపాయలవరకు వేతనం పొందుతున్న గెజిటెడ్ ఉద్యోగులకు ఇచ్చిన అదనపు సహాయాన్ని సమ్మెదారులకు హామీ ఇచ్చిన మొత్తంలోనుండి కోటాయించడం విచారకరం

బలహీనవర్గాలకు న్యాయం చేయాలని చెప్పే ప్రభుత్వం రు. 500, అంతకుపైన వేతనం పొందే అధికార్లకు రు. 75 వరకు పెంచి రు. 100 కన్నా తక్కువ లభించేవారికి రు. 6 పెంచడం హాస్యాస్పదం.

తమను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ జారీచేసిన జి ఓ. ను తమలు పరచాలన్నది మున్సిపల్ ఉద్యోగుల ప్రధాన కోర్కె. ఈ ప్రకటనలో అసలు ఆ ప్రస్తావనే లేకపోవడం గర్హనీయం.

అనునిత్యం ధరలు పెరుగుతున్నాయి. 1971-72 కేంద్ర బడ్జెట్‌తో తిరిగి అన్ని వస్తువుల ధరలూ పెరిగాయి. ఇవన్నీ తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. 'ఉదార వైఖరి' అనుసరించినట్లు నమ్మించాలని ప్రచారం చేసుకుంటున్నది. ఇది ఎవర్నీ మోసగించజాలదు.

సమ్మెకాలం వేతనాలక్రింద దాదాపు రు. 20 కోట్లు ఎగగొట్టి రు 6 కోట్లు పెంచామనడం ఔదార్యమా? ఔదార్యం అనే మాటకు అర్థంవుంటే కేరళ ప్రభుత్వం మాదిరి సమ్మె కాలానికి వేతనం ఇచ్చి వుండాల్సింది. నష్టపోయిన పని దినాలు పూడ్చడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరించివుండేది

ఉపాధ్యాయుల వేసవి సెలవులను కూడా సమ్మె కాలంగా పరిగణించడం మరీ విడ్డూరం. హైకోర్టు ఉద్యోగుల వేసవి సెలవుల కాలాన్ని వేసవి సెలవుగానే పరిగణించి ఆ కాలానికి కూడా తమ ఉద్యోగులకు వేతనాలిస్తూ ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వు చేసి వున్నారు. మరి అదే సూత్రం ఉపాధ్యాయులకు ఎందుకు వర్తించలేదు ?

ఈ విషయాన్ని పునఃపరిశీలించి ప్రభుత్వోద్యోగులకు న్యాయం చేకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.

సమ్మెలో పాల్గొనినవారికి తలకు రు. 30 చొప్పున బహుమానం ప్రసాదించటం ఉద్యమంలో చీలికలు పెట్టాలన్న ప్రభుత్వ దుర్బుద్ధికి చిహ్నం. రు. 30 తీసుకుని శాశ్వతంగా, రికార్డు పూర్వకంగా సమ్మె విచ్ఛిన్నకులని చెరగని ముద్ర వేయించుకోవడం సమ్మె కాలంలో పనికి హాజరైన ఉద్యోగులకు అవమానకరం. దీన్ని తిరస్కరించి ఆత్మగౌరవాన్ని పునఃప్రతిష్ఠించుకోవాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాం

తన ఉద్యోగుల సాధక బాధకాలను అర్థం చేసుకొని, వారిలోని అసంతృప్తిని తొలగించడానికి ప్రభుత్వం కృషి చేయాలి. పాలనా యంత్రాంగం సజావుగా పనిచేయడానికి ఇది అవసరం. అంతేగాని ఇందుకు భిన్నంగా అన్యాయానికి తోడు అవమానాన్ని జోడించటం శ్రేయోదాయకం కాదు

ప్రభుత్వకర్కశ విధానాన్ని త్రిప్పికొట్టగలిగింది ఉద్యోగుల ఐక్యత ఒక్కటే. సమ్మెకాలంలో సాధించబడిన అపూర్వ ఐక్యతను ముందుకు తీసుకెళ్లడమొక్కటే మార్గం ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి కొన్ని వర్గాలు చేస్తున్న ప్రయత్నాలను వమ్ముచేయడం ఉద్యమ పురోగతికి హామీ.

సమ్మె రోజులకు జీతం ఇవ్వనంతవరకూ ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి రగులుతూనే వుంటుందని ప్రభుత్వం గుర్తించటం మంచిది.

బంగ్లా యువతులకు నిర్బంధగర్భ నిరోధాలు

పాక్ ముష్కరుల కిరాతకం

కలకత్తా, జూన్ 22

రాక్షస రతికేంద్రాలుగా నిర్మితమైనవి దాల్చిన కంటోన్‌మెంట్‌లకు బంగ్లా యువతులను పాక్‌ముష్కరులు బలవంతంగా ఎత్తుకుపోయి నిర్బంధంగా గర్భ నిరోధక అవరేషన్లు చేస్తున్నారని రాజ్‌షాహి పట్టణం వదలనున్న అహ్మద్ పూర్ గ్రామానికి చెందిన ఒక విద్యార్థిని తెలిపింది. ముజిబుర్ సన్నిహితులలో ఒకరయిన రాజ్‌షాహి యూనివర్సిటీ ప్రొఫెసర్ మజరుల్ ఇస్లాం ఈ దారుణ ఉదంతాలను వెడిక్కడ వివరించారు.

రాజ్ షాహిలోని పాకిస్తాన్ కామాండుల కబంధహస్తాలనుండి ఆ విద్యార్థిని ఎలాగో తప్పించుకుని బయటపడింది. "మరింతమంది బెంగాలీలు ఉండడమంటే పాకిస్తాన్‌కు మరిన్ని ఇబ్బందులు రావడమే" అని పాక్ సైనికులు నవ్వుతూ అన్నారని ఆమె చెప్పినట్లు డాక్టర్ ఇస్లాం తెలిపారు.

నిర్బంధ గర్భ నిరోధక అవరేషన్లకు గురిఅయిన యువతులను తిరిగి వారి తల్లి దండ్రులకు వప్పగిస్తున్నారు. వారి స్థానే మరల అనేకమంది యువతులను ఎత్తుకు పోతున్నారు. ఈ చిత్రహింసలకు గురిఅయిన యువతుల హృదయ విదారక గాథలను ఇస్లామ్ వివరంగా చెప్పారు.

పసిహృదయాల్లో విషం నూరి పోస్తున్న పాక్ తైనాతీలు

వేలాది మంది బంగ్లా అనాథబాలలను పట్టిపు పాక్‌కు తరలించడంగానీ, బంగ్లాదేశ్‌లో సైనిక ముఠా తైనాతీలుగా పని చేస్తున్నవారి పర్యవేక్షణలోగాని జరుగుతోంది.

ఈ బిడ్డలను "నిజమైన పాక్ పౌరులుగా" మార్చడానికి సైనికాధికార్లు అనేక పద్ధతులవలంబిస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో పాక్ మారణహోమాన్ని 10 వారాల రహస్య పర్యటన సందర్భంగా కళ్ళారా చూసి ఈ విషయాలు తెలుసుకున్నానని ఇస్లామ్ చెప్పారు.

ఆ బిడ్డలకు బలవంతంగా ఉర్దూ నేర్పుతున్నారు. బంగ్లా సంస్కృతిపై ద్వేషాన్ని పురిగొల్పుతున్నారు. పట్టిపు పాకిస్తాన్‌కు ఎల్లకాలంగా ఉండటం కంటె మరో పుణ్యంలేదని బోధ గొడుతున్నారు.

బెంగాలీలు మారిపోయి ఉండే కంటె సంతోషిత బలి ఉంటూ పాకిస్తాన్ లక్ష్యాలకై పోరాడాలి"అని వారికి చెప్తున్నారు. ఈ అనాథ బాలలకు విద్య నేర్పే బాధ్యతను కొన్నిచోట్ల జమాయత్ ఎ ఇస్లామీ స్వీకరించింది.

3 రకాల జాబితాలు

తమకు సాయంచేసే వారినీ, జైళ్ళలో నిర్బంధించేవారినీ, హత్యచేయవలసిన వారినీ విభజిస్తూ మార్షల్ అధికార్లు 3 జాబితాలు తయారుచేసినట్లు వచ్చిన వార్తల్ని ఆయన ధృవీకరించారు.

శాంతి కమిటీల పేర్లతో ఏర్పడిన రజాకార్ల కమాయి సంఘాలు విదేశ నగరాల నుండి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈజాబితాలు తయారు చేశారు. ఈ జాబితాల పద్ధతిని నిరసించిన పైన సంఘాలు సభ్యుల్ని లారీలలో బంధించి తీసుకుపోతున్నారు

బంధించిన యువకుల రక్తాన్ని తీసుకున్న తర్వాత వారిని నదులలోనూ, నీటి గుంటలలోనూ తోసివేస్తున్నారు. ఆయువకులు మరణించకముందేఇలా నదులలో త్రోసివేస్తున్నారు. రాజ్‌షాహి నాతోర్‌లో ఒక చెరువులిండా ఈ శవాలు తేలుతూ ఉండడం తాను చూచానని ఇస్లామ్ చెప్పారు. ఒక్కొక్కవ్యక్తు ఈశవాలపై పెట్రోలు పోసి కాలుస్తున్నారు.

పాతకార్లను టాక్సీలుగాతిప్పటంపై నిషేధం

తమిళనాడు ప్రభుత్వ పరిశీలన

మద్రాసు, జూన్ 24

10 సంవత్సరాల కన్నా పాతపడ్డ కార్లను టాక్సీలుగా తిప్పడాన్ని నిషేధించే విషయాన్ని తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయాన్ని మంత్రి శాసనసభలో చెప్పారు

ఆటోరిక్షా ఛార్జీలను కిలోమీటరుకు 20 పైసలనుండి 25 పైసలకు. టాక్సీల ఛార్జీలను కిలోమీటరుకు 40 పైసలనుండి 50 పైసలకు, కనీస ఛార్జీకి 70 పైసలనుండి 1 రూపాకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

రాజమన్నార్ కమిటి

కేంద్రరాష్ట్ర సంబంధాలపై రాజమన్నార్ కమిటి సిఫార్సులను తమిళనాడు శాసనసభ ఒకరోజు చర్చిస్తుందని శ్రీ కరుణానిధి చెప్పారు.

రాజమన్నార్ కమిటి నివేదికపై కేంద్ర ప్రభుత్వ వ్యాఖ్య రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదని ఆయన చెప్పారు.

శ్రీ ప్రకాశకు జోహార్లు

రాష్ట్ర శాసనసభ నేడు తమిళనాడుమాజీ గవర్నర్ శ్రీ ప్రకాశకు జోహార్లర్పించింది. సంతాప తీర్మానం రాబోయే 1962 నుండి 56 వరకు ఆయన రాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటిస్తే ప్రతిఘటన

ప్రభుత్వానికి శ్రీ భూపేష్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 24

ఎక్కువబెంగాలీ. యితర సరిహద్దు రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే, ప్రజలు సమైక్యంగా ప్రతిఘటించి గట్టిగా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా రాజ్యసభలో నేడు హెచ్చరించారు.

అంతర్జాతీయ భద్రత విల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ బెంగాల్ తదితర రాష్ట్రాలలో అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చునికొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఉటంకించారు.

బంగ్లాదేశ్ పరిణామాలవల్ల ఉత్పన్నమవుతున్న పరిణామాలను ఎదుర్కొనేందుకు అత్యవసర పరిస్థితి ప్రకటించే విషయమై ప్రధానమంత్రి కొంతమంది మంత్రివర్గ సహచరులతో నిన్న చర్చలు జరిపినట్లు కొన్ని పత్రికలలో వార్తలు వచ్చియున్నాయి.

ఆర్థిక సమస్యను ఎదుర్కొనడానికి యిది సమర్థమైన మార్గం కానిది అయిన స్పష్టం చేశారు.

ప్రభుత్వం గనక ఆ చర్యను తీసుకుంటే బెంగాల్ ప్రజలందరూ ఒకే త్రాటిపై నిలిచి ప్రతిఘటించగలరని హెచ్చరించారు.

పార్లమెంటులో ప్రభుత్వం తన నిర్ణయాన్ని తీసుకోవచ్చు ప్రజలు గూడాతమ తమ నిర్ణయాలను తీసుకుంటారు" అని శ్రీ గుప్తా స్పష్టం చేశారు. నిన్నటి చర్చలో పాల్గొన్న శ్రీ గుప్తా మళ్ళీగూడా తన ప్రసంగాన్ని కొనసాగించారు.

అంతర్గత భద్రత అర్థనెన్నును జారీ చేసే ముందు ప్రతిపక్షాలతో సంప్రదించ నందుకు శ్రీ జి. ఎస్. ఖిల్లన్ విమర్శించారు

పౌరుల వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని యీ బిల్లు హరిస్తున్నదని శ్రీ రాజనారాయణ్ (యస్. యస్. పి) విమర్శించారు.

బంగ్లాదేశ్ పరిణామాలకు యీ బిల్లుకు సంబంధం లేదని శ్రీ చిత్తబాసు (ఫార్వర్డ్ బ్లాక్) భావించారు.

అంతర్గత భద్రతాచట్టాన్ని ప్రధానంగా తమ పార్టీపై ఉపయోగిస్తారనిమార్క్సిస్టుపార్టీ సభ్యుడు శ్రీ యం. ఆర్. వెంకటామన్ అన్నారు.

బిల్లును వ్యతిరేకిస్తూ జనసంఘ్ సభ్యుడు శ్రీ అద్వాని ప్రవేశ పెటిన తీర్మానంపై యీ చర్చ జరిగింది చర్చ దాదాపు ఎనుగంటలు జరిగింది.

చర్చ సమాప్తంలో హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎంఎల్ ఫోత్సా చేసుకుంటూ చర్చ తర్వాత తన సవరణలను ప్రవేశపెట్టారు.

"ఆరణార్థుల రాక జాతీయ సంక్షోభాన్ని సృష్టించింది. పాకిస్తాన్ గూఢచారులు ప్రవేశించారు. నక్సలైట్లు, సంఘ వ్యతిరేక శక్తులు కార్యకలాపాలను తీవ్రతరం చేస్తున్నారు ఇందుకోసం అంతర్గత భద్రత బిల్లును ప్రవేశ పెట్టవలసి వచ్చింది' అని ఆయన చెప్పారు.

మధ్యాహ్నం పై జరిగిన చర్చను శ్రీ అద్వాని ఉటంకిస్తూ పార్లమెంటు 17 రోజులలో సమావేశమవ నందుగా ఆర్థినెన్సును జారీ చేయటం ఎమ్మెల్యేల సమర్థనీయమైనది కాదన్నారు.

ఫైళ్ళ కదలికకై ముఖ్యమంత్రికి ప్రధాని పలుకుబడి

హైదరాబాద్, జూన్ 24

ప్రభుత్వకార్యాలయాలలో ఫైళ్ళకదలక పోవటం, వాటిని కదల్చేందుకు కొంత "శ్రమ" పడటం అందరికీ తెలిసిందే.

రెడ్‌టేపిజం దారినుండి సామాన్యులు తప్పించుకోలేకపోతే అది "అతి సామాన్యం". అయితే కేంద్రప్రభుత్వం చేతిలో ఒక రాష్ట్ర ప్రభుత్వం రెడ్‌టేపులో బధింపబడటం, ఆ రెడ్‌టేపును తెంచుకొనేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి "ప్రధాన మంత్రి" పలుకుబడిని కోరటం విశేషం.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వయంగా నేడీ విషయాన్ని యీక్రింద వత్రికా విలేకరులకు వెల్లడించారు.

నెహ్రూ జంతు ప్రదర్శనశాలలోని తెల్లపులిని తీసుకొచ్చేందుకై కేంద్ర ప్రభుత్వకార్యాలయాలలోకొన్ని ఫైళ్ళలోని కాగితాలు నడవలేదు. దీనితో శ్రీ ప్రధ్యుమ్న నందరెడ్డి ప్రధానమంత్రిని పలుకుబడిని ఉపయోగించవలసిందని అభ్యర్థించారు. త్వరలో ఆ తెల్లపులి నెహ్రూ జంతు ప్రదర్శన శాలకు రానున్నది.

ఫైళ్ళను కదిలించేందుకే ముఖ్యమంత్రి ప్రధానమంత్రి పలుకుబడిని కోరవలసి వస్తే సామాన్యుని పరిస్థితి ఏమిటి ?

కేంద్ర మంత్రితో కేరళ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 23

కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ బలరామ్ ఈ రోజు కేంద్ర విదేశీ వాణిజ్య డిప్యూటీ మంత్రి శ్రీ జార్జితో మూడువేల మూడువందల మిల్లులు తిరిగి తెరచే విషయమై చర్చలు జరిపారు.

తిరువనంతపురం, క్విలన్, ఎర్నాకులంలోని జాతి మిల్లుల పనితీరుపై దర్యాప్తు జరిపి వాటిని వెంటనే తిరిగి ప్రారంభించాలని శ్రీ బలరామ్ కోరారు.

దేశీయ పరిశ్రమాభివృద్ధికి కేంద్రం ఆర్థిక సాయం అందచేయాలని కూడా ఆయన మంత్రి శ్రీజార్జిని కోరారు.

రెచ్చగొటే ప్రభుత్వ విధానం

శ్రీ బి. బి. రామకృష్ణారావు విమర్శ

హైదరాబాద్, జూన్ 23

వేతనాలను కొద్దిగా పెంచుతూ ప్రభుత్వం చేసిన అధికార ప్రకటన తప్పుదోవ పట్టించే విధంగాను రెచ్చగొట్టే విధంగాను వున్నదని జె. పి. ఇ. కన్వీనర్ శ్రీ బి. బి. రామకృష్ణారావు నేడిక్కడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

1969లో వేతనాలను పునర్వ్యవస్థీకరించినందున, కేంద్రప్రభుత్వ మిచ్చిన తాత్కాలిక సహాయాన్ని పొందిందుకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు అనర్హులని రాష్ట్ర ప్రభుత్వం తన పాతవాదనే కొనసాగిస్తున్నది. ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధమైనది తాత్కాలిక సహాయాన్ని మంజూరుచేసే బిల్లును 1962 నుండి 1968 వరకు యిచ్చిన కరువుభత్యాన్ని ఎగిరగణనలోకి తీసుకున్నది. కరువుభత్యం విధానాన్ని రాష్ట్రం వేరు చేయలేదు. కేంద్ర ప్రభుత్వ పద్ధతినే అవలంబిస్తున్నది అయినప్పటికీ 1967 వరకు కేంద్ర కరువుభత్యాన్ని మాకు యివ్వలేదు. దీని వలన మేము పెద్ద నష్టాన్ని పొందాం, కావున తాత్కాలిక సహాయాన్ని పొందేందుకు మేము అర్హులము

ఉద్యోగుల జీతాన్ని లెక్కించేందుకై ఆరు రూపాయలను కరువుభత్యంగా యిస్తామని ప్రకటించారు ఇంతకన్నా అసంబద్ధమైనది మరొకటి లేదు. సమ్మెకాలంలో ఉద్యోగులకు వేతనాలు, ఎంబెన్సుల బకాయిలు (రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రు. 20 కోట్ల రూపాయలను మింగుకున్నది ఇందుకుమారుగా రు 3 కోట్లు ఇచ్చి పాపభీతి పుచ్చుకుందని చెప్పుకుంటున్నది. ప్రస్తుతం కొంత వేతనాన్ని పెంచటం వలన భవిష్యత్‌లో యింకేమీ పెంచటం జరగదని ఈ ప్రకటన వలన విదితమవుతున్నది. అది కారంలో వున్న వారి పగసాధింపు ధోరణిని, భవిష్యత్‌లో కరువుభత్యం సూత్రాన్ని సవరించే ధోరణిని యీ ప్రకటన సూచిస్తున్నది.

ప్రభుత్వానికి "సిద్ధాంతపరమైన ఉద్యోగులకు రు 30లు యిచ్చే నిర్ణయం అత్యంత అభివృద్ధి నిరోధకమైన చర్య. 1959 లో అవలంబించిన ధోరణినే తిరిగి ప్రదర్శించింది

బలహీన వర్గాలకు సహాయం చేయవలసిన అవసరం వున్నదని ముఖ్యమంత్రి పేమ్మెల్లాంలో పదే పదే చెప్పారు. అయితే వాస్తవంగా జరిగిందేమంటే రు 500అంతకన్నా ఎక్కువ లభించే అధికార్లకు రు 75 పైగా లభించగా, పారిశుద్ధ్య కార్మికులు, రు 100 కన్నా తక్కువ లభించే వారికి రు 6లు వచ్చాయి. బలహీనవర్గాలకుసహాయం చేయడమంటే యిదేనా

రు 5 కోట్లు అదనంగా వ్యయం కాగలదని ప్రభుత్వం చెప్పటం బూటకం. వాస్తవంగా రు 4 కోట్లకన్నా అదనంగా ఖర్చు పరిపాలన వ్యవహారాలు సక్రమంగా ఉండాలనిగాని. ఉద్యోగుల ప్రయోజనాలను అణిచివేట్లుగాని జరిపించడంలేదు నిరాశ, నిస్పృహలకు ఉద్యోగులు లోనుగావటం వలన రాష్ట్ర భవిష్యత్ అందకారమయమవుతుంది.

స్వరణ్ సింగ్ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

కరంగా పరిణమిస్తుందని శ్రీ సింగ్ హెచ్చరించారు.

అవామీలీగ్‌నుండి వేరుపడినవారితోను, యితరులతోను చిరునవ్వు బొంతలాంటి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటం, శరణార్థులు తిరిగి వెళ్ళేందుకు వీలయిన రాజకీయ పరిస్థితులు కానిది శ్రీ సింగ్ అన్నారు.

అవామి నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ తదితర నాయకులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తేనే శరణార్థులు స్వదేశం వెళ్ళేందుకు అనువైన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుత పరిస్థితి పాకిస్థానీ వ్యక్తులతో ఏర్పాటుచేసే ప్రభుత్వం వలన ఉపయోగం వుండదు వారిపట్ల బంగ్లాదేశ్ ప్రజలకు విశ్వాసంలేదు.

మొత్తం సమస్యలోనూ మానవత దృక్పథం ఇది అంశం ప్రధానమైనది. అయితే యిది మూల సమస్యను మరుగు పరచరాదు అంటే శరణార్థుల సమస్య, తూర్పు బెంగాల్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటం ఎన్నికయిన ప్రతినిధులకు అధికారం వప్పగించటం అనే మూల సమస్యను మరుగుపరచరాదు అని శ్రీ సింగ్ అన్నారు.

ఇతర దేశాలు యిచ్చే సహాయాన్ని భారతదేశం తీసుకుంటుంది.

వివిధ దేశాలకు ప్రతినిధులను పంపే బదులు భద్రతా సంఘానికి భారతదేశం అర్జీ పేరుతో యివ్వాలని ఒక మిత్రం సభ్యుడు చేసిన సూచనను శ్రీ స్వరణ్‌సింగ్ త్రోసిపుచ్చారు భద్రతాసంఘం ఏమి చేస్తుంది? సమస్యను తక్కువచేసి చూపవద్దు అని శ్రీ సింగ్ అన్నారు.

తరువాత చర్చలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ ముజిబుర్ రహ్మాన్ అధికారంలోకి వచ్చేందుకు యాహ్యాఖాన్ అంగీకరించరని అన్నారు. ప్రపంచ దేశాల వత్తిడి కూడ అందుకు దోహదం చేయలేదు

గట్టి చర్యను భారతదేశం తీసుకోవాలని సభ్యులు అన్నారు. శరణార్థులకు పౌరసత్వం కల్పించేందుకు తూర్పు బెంగాల్‌లోని కొన్ని జిల్లాలను భారత్ ఆక్రమించుకోవాలని ఒక సభ్యుడు సూచించారు.

చారిత్రాలం క్రితమే బంగ్లాదేశ్ మనగుర్తించి, అయినాలు యిచ్చివుండవలసినంత శ్రీ ఆర్. డి భండారి అన్నారు. అప్పుడు భారతదేశాన్ని ప్రపంచం సరిగా అర్థం చేసుకోగలిగేదని ఆయన అన్నారు.

గెరిల్లా పోరాటాన్ని నిర్వహించేందుకు శరణార్థులకు శిక్షణ యిచ్చి పంపించాలని శ్రీ తివారి సూచించారు.

బంగ్లాదేశ్ సమస్య కేవలం పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారంగా లేదని ప్రస్తుతం విదేశాలు గుర్తిస్తున్నాయనే తన అభిప్రాయాన్ని విదేశాంతరాంతి పునరుద్ఘాటించారు.

శరణార్థులు తిరిగి వెళ్ళేందుకు అంతర్జాతీయ ఆత్మాయుపయిపుంచాలని మాదనను శ్రీ స్వరణ్‌సింగ్ తిరస్కరించారు

బంగ్లాదేశ్ పై పార్టీ లో జరుగుతున్న చర్చలు యీ రోజుతో ముగిశాయి

పాక్‌కు 3వ అమెరికా యుద్ధనౌక

న్యూఢిల్లీ, జూన్ 24

న్యూయార్క్‌నుంచి కరాచీకి సైనిక సరఫరాను తీసుకువస్తున్న రెండు అమెరికా నౌకలతోనే నయాజీస్తున్నమూడోనౌకలోగూడా ఆయుధ సామాగ్రి పుష్కల్గా విక్రయించబడుతున్నారి

"మార్చి 25 కు పూర్వం అమ్మబడిన సైనిక సామగ్రిని రెండు లేక మూడు నౌకలలో యిటీవల పంపడం జరిగింది రెండు నౌకలు ప్రయాణం చేస్తున్నాయి" అని అమెరికా రాయబార కార్యాలయం నేడిక్కడ ఒక ప్రకటనను విడుదల చేసింది

మూడో నౌక గూడ పాకిస్తాన్‌కు బయలు దేరిందో లేదో యీ ప్రకటనలో పేర్కొన బడలేదు.

అయుధాలతో గూడిన నౌకల ప్రయాణంపై కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేసిన కొందరు కాంగ్రెసుయువజ్ఞుల ప్రతినిధివర్గానికి ప్రకటన అందజేయబడింది.

నౌకలు ప్రయాణిస్తున్నట్లు న్యూయార్క్ టైమ్స్ ప్రచురించేవరకు తమ పదేశాంతరాలకు యీ విషయం తెలియదని రాయబార కార్యాలయం తెలిపింది. అయుధాలను ఒక నౌక అమ్మడం జరిగినే వాటి తరలింపు గూర్చి అమెరికా పటించుకోదని ఇందుకు సాక్షిగా తెలిపింది

శాంతిసంఘం నిరసన

న్యూఢిల్లీ, జూన్ 24

పాకిస్తాన్‌కు అమెరికా అయుధ నౌకలను పంపిందడాన్ని అఖిలభారత శాంతిసంఘం, ఆఫ్రికా-ఆసియా సంఘీభావ సమితి భారతీయ శాఖ నేడు ఒక ప్రకటనలో ఖండించాయి

7½ కోట్ల బంగ్లాదేశ్ ప్రజల న్యాయ సమ్మతమైన అభీష్టాలను అణచివేయడానికి యాహ్యాఖాన్‌తో అమెరికా సమ్మక్కుఅయిందని ఆ ప్రకటన విమర్శించింది

అమెరికా ఎత్తుకు పర్యవసాలను నిరసించాలని వ్యక్తులకు, సంస్థలకు పై సంఘాలు విజ్ఞప్తి చేశాయి

అమెరికాచే రు. 52.5 కోట్లు సహాయం

వాషింగ్టన్, జూన్ 24

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం భారతదేశానికి 52.5 కోట్ల రూపాయలు ఇవ్వనున్నట్లు అమెరికా ఈ రోజు ప్రకటించింది.

ఇదివరకు యిచ్చినదానికంటే అదనంగా యీ మొత్తాన్ని యిస్తున్నారు.

తూర్పు జర్మనీచే రు. 2 కోట్లు

బెర్లిన్, జూన్ 24

బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయంగా 2 కోట్లరూపాయలు విలువచేసే వస్తువులు భారతదేశానికి పంపిస్తున్నట్లు తూర్పుజర్మనీ ప్రభుత్వ పబ్లిసిటీ నేడు ప్రకటించారు. భారత దౌత్య విభాగం మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ తూర్పుజర్మనీ నుండి బయలుదేరిన అనంతరం యీ సహాయం ప్రకటించారు.

ధాకా సైనికఆస్పత్రిలో ప్రతిరోజూ 60 మంది క్షతగాత్రుల చేరిక

ధాకా, జూన్ 23

ధాకా సైనిక ఆస్పత్రిలో విముక్తిసేన చేతిలో తీవ్రంగా గాయపడ్డ 50, 60 మంది సైనికులు చేరుతున్నారని రాయబార్ విలేకరి హోవర్డ్ విట్టన్ తెలిపారు.

విముక్తిసేన పిరోచిత ప్రతిఘటనకు ఇంతకంటే మరో తార్కాణం అవసరం లేదని ఆయన భావిస్తున్నారు.

విలేకరులు తన నగ్నసత్యాలను కళ్ళారా చూస్తున్నా బంగ్లా పోరాటం అణిగిపోయి నట్టేనని పాక్ తన పాతపాట మానడంలేదు.

మార్చి 25 తర్వాత సైనికస్థీ లేకుండా ధాకాలో పర్యటించిన మొదటి విదేశీవిలేకరి హోవర్డ్ గతవారం బాంబుదాడులు జరిగిన నగరంలో అనేకచోట్ల పోరాటాలు జరిగిన బంగ్లాదేశ్‌లో కెల్లా ధాకా నగరమే మెరుగనీ, ఇదే కాస్త సురక్షిత ప్రాంతమనీ ఆయన వ్రాస్తున్నారు.

ముందు నుయ్యి వెనుక గొయ్యి

ముజఫర్‌నగర్, జూన్ 25

బంగ్లాప్రకటన పరిస్థితి ముందునుయ్యి. వెనుక గొయ్యిలావుంది. పెద్దనోట్ల చెలామణీరద్దు చేసిన దృష్ట్యా. ప్రజలు బ్యాంకులను పెళ్ళి డబ్బు దక్కించుకోవడానికి అభరణాలు తెచ్చుకొన్నారు. సైనికాధికారులు వాటిని బలవంతంగా ఎత్తుకు పోతున్నారని బంగ్లా దేశ్‌కు చెందిన ఒక వార్త పత్రిక వ్రాసింది.

జూన్ 18 న మారీబాగ్‌లో మధ్యతరగతి ఇంటిలోని సైనికాధికారి వెళ్ళి మొత్తం అభరణాలు లాగుకొన్నారు. ఇంతలో మరో సైనికాధికారి వచ్చి తనకు గూడా అభరణాలలో భాగం కావాలన్నాడు. అతడు తిరస్కరించాడు, పలితంగా ఇద్దరు రెచ్చిపోయారు. రివాల్వరీలు బయటకుతీసికాల్చుకోబోయారు.

ఇంతలో ఒక జూనియర్ ఆఫీసర్ వచ్చి మధ్యవర్తిత్వంచేసి చెరిసగం యిచ్చి పంపించాడు" అని యీ వార్త పత్రిక వ్రాసింది.

భద్రతా బిల్లుపై చర్చ ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 24

అంతరంగిక భద్రతా బిల్లుపై నేడు చర్చ ప్రారంభమైంది.

హోం శాఖమంత్రి శ్రీ కె. సి. పంత్ బిల్లును ప్రవేశ పెట్టారు.

సభా నియమాల ప్రకారం బిల్లుపై చర్చ జరగకూడదని మార్క్సిస్టు సభ్యులు శ్రీ ఎ.పి. జడర్జీ వాదించే వాయిదాతీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ భూపేష్ గుప్తా యీ తీర్మానాన్ని బలపరిచారు. అయితే ఉపాధ్యక్షుడు ఈ తీర్మానాన్ని త్రోసిపుచ్చారు.

శ్రీ యన్. జి. గోరే చర్చను ప్రారంభిస్తూ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. సి. డి. చట్టం అవశ్యకత లేనేలేదని ఆయన అన్నారు. అమాయక ప్రజలపైన, ప్రజా ఉద్యమాలపైన, ట్రేడ్‌యూనియన్ ఉద్యమాలపైన యీ చట్టాన్ని ఉపయోగించే ప్రమాదం కలదన్న భయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తెలంగాణా సమస్యకు త్వరలో పరిష్కృతి

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 24

తెలంగాణా సమస్య త్వరగా పరిష్కారమవుతుందనే ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి లోకసభలో వ్యక్తం చేశారు.

1970-71 యేడాది హోం మంత్రిత్వశాఖ పద్దులపై 10 గంటలపాటు జరిగిన చర్చకు ఆమె సమాధానమిస్తూ పై విధంగా తెలిపారు.

తెలంగాణా సమస్య ప్రాథమికంగా సామాజిక, ఆర్థిక వరమైనదని ప్రధాని భావించారు.

సామాజిక-ఆర్థిక క్రమంలో తెలంగాణా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇలాంటి ప్రయత్నాలు ఇంకా జరగాలనే అభిప్రాయం ఉన్నది. అనేక మందితో ఈ సమస్యపై సంప్రదింపులు జరుపుతున్నాం అని ఆమె తెలిపారు

తెలంగాణా ప్రాంతంలోనూ, యితర ప్రాంతాలలో ప్రస్తుతం నెలకొని వున్న విభ్రాంతిని పోగొట్టడానికి ప్రయత్నించాల్సిన అవసరమున్నదని తాను అంగీకరిస్తున్నానని ప్రధాని అన్నారు.

మాతీరాలు ప్రత్యేక సౌకర్యాలను, రాజకరణాలను రద్దుచేయడానికి చేసిన వాగ్దానానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి వుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించారు.

సుప్రీంకోర్టు తీర్పు పలితంగా ఉత్పన్నమైన చెట్టబద్ధి, రాజ్యాంగ సమస్యల కారణంగా రాజభరణాల రద్దు బిల్లు ప్రవేశపెట్టడానికి కొంత సమయం పడుతుంది. సాధ్యమైనంత త్వరగా బిల్లు తీసుకవస్తాం అని ఆమె అన్నారు.

ప్రస్తుత సమావేశంలోనే బిల్లును తీసుకురావాలని ఒక సభ్యుడు డిమాండు చేశారు.

కాసన సభ్యులు పార్టి ఫిరాయింపులు జరపడాన్ని నిరోధించేందుకు ఒక బిల్లును జాతీయసమైన ప్రయోజనాలకు విదేశీ దళారి అందడాన్ని నిరోధించేందుకు మరొక బిల్లును తీసుకరావాలని ప్రభుత్వం భావిస్తున్నదని కూడ ప్రధాని ప్రకటించారు.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలలో మార్పులు రావాలని చేసిన సూచన అను ఆమె తిరస్కరించారు.

చట్టబద్ధమైన నిబంధనలను విరించినట్లయితే సూచన సమస్యలు తలెత్తుతాయని ఆమె చెప్పారు.

వివిధ రాజకీయాభిప్రాయాలు కలిగిన ముఖ్యమంత్రులతో సహకారం, యిచ్చి పుచ్చుకొనే ధోరణిపై ఆధారపడి తన సంబంధాలున్నాయి. ప్రధానంగా నిధుల కేటాయింపుపై సమస్యలు ఉత్పన్న మయ్యాయని ప్రధాని తెలియజేశారు.

సంప్రదింపుల, పద్ధుల్లద్వారా కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పరిష్కారం చేసుకోవచ్చునని తన అనుభవంలో తెలియవచ్చిందని ఆమె అన్నారు

దేశంలో కొన్ని శక్తులు ఉద్దేశ పూర్వకంగా సృష్టిస్తున్న హింసాకాండను తన శక్తినంతా వినియోగించి అణచివేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉన్నదని ప్రధాని తెలిపారు.

భారతదేశంలో మాత్రమేగాక, అనేక ఇతర దేశాలలో కూడ అశాంతి, హింసాకాండ పెరుగుతున్నాయి. ఆ కారణంగా ప్రభుత్వం తన విధులను, బాధ్యతలను నిర్వహించ జేసుకొనడానికి ప్రయత్నిస్తున్నదని అర్థం చేసుకోకూడదని ఆమె విజ్ఞప్తిచేశారు.

తెలంగాణా సమస్య

సామాజిక-ఆర్థిక మార్పుల క్రమంలో తెలంగాణా ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ప్రధాని తెలియజేశారు.

తత్వంబాధమైన వ్యక్తులతో తాను సంప్రదింపులు జరిపానని, తెలంగాణా సమస్యలను త్వరితంగా పరిష్కారం చేయాలని ఆదుర్దాతో ఉన్నానని ఆమె అన్నారు.

జాతీయ సమైక్యతను పెంపొందించే కర్తగా పైనారిటీల ప్రత్యేక సమస్యలను చూడడానికి ప్రభుత్వ స్థాయిలో ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

మత ఉద్రిక్తతలను తగ్గించే కర్తవ్యంలో జాతీయ సమైక్యతా మండలి కృషిని ఆమె వివరించారు. మైనారిటీలను, హరిజనులు లాంటి యితర దళితవర్గాలను సంతృప్తిపరచే బృహత్తర కర్తవ్యం మన ఎదుట ఉన్నదని ఆమె తెలిపారు.

ఉర్దూ భాషకు రాజ్యాంగ గ్యారంటీలు ఉంటాయని హామీ విచ్చారు.

తనమంగాని, తన రాజకీయ సిద్ధాంతాన్నిగాని నిరపర్యాలని పౌర ఉద్యోగులను తాను కోరడంలేదని, అయితే పార్లమెంటు ఆమోదించిన సెక్యులరిజం, ప్రజా సంక్షేమం లక్ష్యాలను పాటించవలసి ఉన్నదని ఆమె విజ్ఞప్తి చేశారు.

రాజకీయ బాధితుల పింఛనును పెంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్రధాని తెలియ జేశారు.

1950 నుంచి పోలీసు బడ్జెటులో వ్యయం పెంపుదలను గురించి సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనను ప్రస్తావిస్తూ ఆ పెంపుదల ఒక్క పోలీసుకు సంబంధించినదే కాదని అన్నారు పరిహద్దు భద్రతా దళాలకు, కేంద్ర రిజర్వు పోలీసులకు ఎక్కువగా వ్యయమవుతున్నదని ఆమె తెలిపారు.

పోలీసుల సామర్థ్యాన్ని పెంచగల్పడానికి తాను చర్యలతీసుకుంటున్నానని తెలియజేశారు.

'తెలంగాణాసమస్యపై ప్రధాని పథకానికి అభ్యంతరంలేదు'

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 24

తెలంగాణా సమస్యను పరిష్కరించేందుకై అందరికీ ఆమోదయోగ్యమైన ఒక పథకాన్ని ప్రధానమంత్రి తయారుచేస్తే అది హర్షణీయమైన విషయమని, ఎవరికీ ఎలాంటి అభ్యంతరం వుండదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు.

సమైక్య రాష్ట్ర ప్రయోజనాల కోసం రూపొందించే ఎలాంటి పథకానికైనా ఎవరి నుండి అభ్యంతరం వుండగూడదన్నారు.

"తెలంగాణా ప్రాంత అభివృద్ధికై ఒక కార్యక్రమాన్ని రూపొందించేందుకు ప్రధాన మంత్రి త్వరలో ఉభయప్రాంతాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రణాళికా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మద్రాసులో యీ విషయాన్ని ప్రకటించారు." అని ఒక విలేకరి ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

"తెలంగాణా అభివృద్ధికై ఒక పథకాన్ని రూపొందిస్తే ఎవరికి అభ్యంతరం వుంటుంది?" అని ముఖ్యమంత్రి ఎదురు ప్రశ్న వేశారు.

తెలంగాణా ప్రాంత అభివృద్ధికై ఒక పథకాన్ని రూపొందించేందుకై ఉభయ ప్రాంతాల నాయకులను ఆహ్వానించాలని ప్రధానమంత్రి ఆహ్వానిస్తే అది చాల మంచి విషయమని ఆయన అన్నారు.

రాజకీయపరిష్కారం

(15 పేజీ తరువాయి)

పై మూడు అంశాలపై కూడ విదేశాలు బాంబు అభిప్రాయాలతో ఏకీభవించాయని ఆయన తెల్పారు.

పై నపేర్కొన్న విదేశాల అధినేతలతోనూ, విదేశాంగ మంత్రులతోనూ తాము చర్చలు జరిపామని, అంతేకాక ఆ దేశాలలోని వివిధ రాజకీయ నాయకులతోనూ, వక్తిగత సంబంధాలతోనూ కూడా సంప్రదించామని శ్రీ సింగ్ తెలిపారు.

తమ చర్చల కార్యక్రమం ముగిసిన వెంటనే మాస్కో, బాన్, పారిస్, వాషింగ్టన్, లండన్ ఎట్టణాలలో సంయుక్త ప్రకటనలు వెలువడ్డాయని ఆయన చెప్పారు.

శరణార్థులవల్ల బరత్‌దేశం ప్రదర్శిస్తున్న ఔదార్యాన్ని విదేశాలన్నీ ప్రశంసించాయి. పరిస్థితి తీవ్రతను, మన తప్పులేకుండా విస్తారణంగా మనపై మోపబడిన భారాన్ని, ప్రస్తుత తీవ్రపరిస్థితిని లక్షణమే అదుపులో పెట్టకపోతే ఉపఖండంలో శాంతి భద్రతలకు ఏర్పడబోయే ప్రమాదాన్ని గూర్చి అన్ని దేశాలు క్షుణ్ణంగా గుర్తించాయని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టీకరించారు.

"భారతదేశంలోని బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయం చేయకుండేటే పాకిస్తాన్‌కు సహాయం చేసినట్లే. ఎందుకంటే వారంతా ఆ దేశానికి చెందిన పౌరులేతప్ప మా పౌరులు కాదు తమ సొంత ప్రభుత్వం చేస్తున్న చర్యలను భరించలేక వారు ఇక్కడికి రావలసి వచ్చింది" అన్న విషయాన్ని తాము వర్ణించిన అన్ని దేశాల వారికి స్పష్టంగా తెలిపామని ఆయన అన్నారు. అంతేకాక ఈ పరిస్థితుల్లో పాకిస్తాన్‌కు ఏ విధమైన సైనిక సహాయాన్నిగాని, ఆర్థిక సహాయాన్నిగాని అందచేసినా అది పాక్ కొనసాగిస్తున్న "ప్రజా వ్యతిరేక చర్యలను" బుద్ధి పూర్వకంగా బలపరచినట్లే అవుతుందని కూడా తాము విదేశాలకు తెలిపామని శ్రీ సింగ్ ప్రకటించారు.

సైనిక చర్యలకు గురైన ప్రజలకు మానవతా దృక్పథంతో అంతర్జాతీయ పర్యవేక్షణక్రింద అందచేసే సహాయం మినహాయించి, మిగతా ఎలాంటి ఆర్థిక సహాయాన్నైనా పాకిస్తాన్‌కు అందచేస్తే అది అల్పసంఖ్యాక ప్రజలకు ప్రతికూలంగాఉన్న సైనిక ప్రభుత్వం కొనసాగింపునకు మాత్రమే తోడ్పడుతుందని తాము విదేశాలకు స్పష్టంగా తెలియచెప్పామని శ్రీ సింగ్ ఉద్ఘాటించారు.

కాంగ్రెస్ కార్యకర్తల నిరసన ప్రదర్శన

అమెరికా రాయబార కార్యాలయం ఎదుట

న్యూఢిల్లీ, జూన్ 24

పాకిస్తాన్‌కు ఆయుధాలతో కూడిన అమెరికా నౌకలను పంపించినందుకు నిరసనగా నేడిక్కడ అమెరికా రాయబార కార్యాలయం ఎదుట పార్లమెంటు సభ్యుల నాయకత్వాన 200 మంది కాంగ్రెసుకార్యకర్తలు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శకులలో స్త్రీలు, బాలలు కూడా ఉన్నారు.

అమెరికా, పాకిస్తాన్ ప్రభుత్వాల చర్యలను నిరసిస్తూ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

యాహ్యాఖాన్ దిష్టిబొమ్మను పాదరక్షలతో కొట్టి దగ్ధం చేశారు.

తరువాత అమెరికా రాయబారి కెన్నెత్ కీటింగ్‌కు ఉద్దేశించిన మెమొరాండాన్ని దౌత్య కార్యాలయం అధికారికి సమర్పించారు.

చర్చ

(1 వ పేజీ తరువాయి)

కులను కేవలం ప్రశ్నలు వేసేందుకు అనుమతించటంకాక, ఆ సమస్యపై పూర్తి చర్చ జరగాలని అనేకమంది సభ్యులు డిమాండ్ చేశారు.

చర్చ జరపటాన్ని ప్రభుత్వం వ్యతిరేకించదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీరాజబహదూర్ చెప్పారు. స్పీకర్ రూలింగ్‌కు తాను కట్టుబడి వుంటానన్నారు. అయితే తన సర్మటనపై విదేశాంగమంత్రి ప్రకటన చేశారని, దానిపై ప్రశ్నలు అడగవచ్చని అన్నారు. ఈ సమస్యపై పూర్తి చర్చజరిపే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు.

దీనినిఅనేకమందిసభ్యులువ్యతిరేకించారు. విదేశాంగమంత్రి ప్రకటన అనంతరం అను సరించవలసిన విధానాన్ని గత బుధవారం ఆమోదించిన విషయాన్ని స్పీకర్ సభ్యులకు గుర్తుచేశారు.

ఈసమస్య మొత్తంపై ప్రత్యేకచర్చకు తనకేమీ అభ్యంతరం లేదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. సభ కోరికపైనే తాను ప్రకటన చేశానని ఆయన అన్నారు. పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేయటంపై ప్రత్యేక చర్చ జరుపవచ్చు. ఇందుకు తన కేమీ అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

విదేశాంగ మంత్రి ప్రకటన బంగ్లాదేశ్ సమస్యపై వెనకడుగు వేసినట్లు వుందని, ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చ జరపటం అవసరమని శ్రీ హిరేన్ ముఖర్జి (కమ్యూ) అన్నారు.

మంత్రి ప్రకటనను జాగ్రత్తగా పరిశీలించినట్లయితే అందులో అన్ని అంశాలు ప్రస్తావించటం జరిగిందని స్పీకర్ అన్నారు.

నేడు అనధికార ప్రైవేట్ సభ్యుల దినం కాబట్టి ఈ సమస్యపై రేపుమధ్యాహ్నం పూర్తి చర్చ జరుగుతుందని స్పీకర్ ప్రకటించారు.

డ్రైనేజి సమస్యపై ముమ్మిడివరం సమితి రైతుల సమావేశం

అంబాజీపేట, జూన్ 23

తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం సంబాయతీ సమితి ప్రాంతంలో డ్రైనేజి సమస్యలను గుర్తించే నిమిత్తం ముమ్మిడివరంలో సమితి రైతుల సమావేశం ఈ నెల 21వతేదీన జరిగింది సమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ మాల్కొండయ్య అధ్యక్షత వహించారు. రైతులు పరిస్థితి ప్రస్తుతం అధ్వాన్నంగా వున్న దృష్ట్యా, డ్రైనేజి పన్నును వాయిదా వేయాలనిందిగా కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. రైతులకు వచ్చే ఆదాయంతో పోలిస్తే డ్రైనేజిపన్ని చాలా తక్కువ మొత్తం మాత్రమేనని కలెక్టరు అన్నారు. ముందుగు కాలవలకు మరమ్మత్తు చేస్తున్న దృష్ట్యా, రెండవసంట పనులు చేసుకుందుకు అవసరమైన భూమిని ప్రభుత్వం చేకరించినా అందుకగు చెయవద్దని ఆయన చెప్పారు.

1972 జనవరి-జూన్ నెలలమధ్య సమితిలో మరమ్మతులుజేయ తలపెట్టిన ప్రధానమైన ముదుగు కాలవలను గురించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి. సీతారామరాజు వివరించారు. ఈ మరమ్మతులు చేయటంవల్ల సుమారు లక్ష ఎకరాల పంటకు రక్షణ కలుగుతుందని అన్నారు.

బాటిల్లలో ఆహారధాన్యాల రక్షణ ప్రదర్శనను చూస్తున్న ఉపముఖ్యమంత్రి శ్రీ నరసింగరావు

ప్రతిగ్రామానికి విద్యుత్ సౌకర్యం

లోక్‌సభలో శ్రీ వై. ఈశ్వరరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 25

సాధ్యమయినంత త్వరలో ప్రతి గ్రామానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

అర్థికాభివృద్ధిలో ఇరిగేషన్ కున్న కీలక పాత్రను ప్రభుత్వం గుర్తించాలని ఆయన కోరారు

విద్యుత్, ఇరిగేషన్ మంత్రిత్వశాఖల డిమాండ్లపై ఈ రోజు సభలో చర్చ జరిగింది.

దేశంలో నీటిపారుదల సౌకర్యాలు పెంచడమే ఎక్కువ నిధులు కేటాయించాలని చర్చలో పాల్గొన్న సభ్యులు అనేకమంది కోరారు యిన్నిసంవత్సరాలుగా నీరు పారుదలకు ప్రాధాన్యత యివ్వకపోవడంవల్ల సభ్యులు విచారాన్ని వ్యక్తంచేశారు.

చర్చకు ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కె. యల్. రావు సమాధానమిస్తూ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని తగ్గించే విషయాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం ఇంజనీర్ల, అర్థశాస్త్రవేత్తల నిపుణుల కమిటీ నియమిస్తుందని అన్నారు. కొత్త ప్రాజెక్టులన్నీ త్రోసివేయవలసిన అనంతరం డిమాండ్లను సభ ఆమోదించింది.

దేశం మొత్తంలో విద్యుత్ ఉత్పాదక బాధ్యతను తీసుకునే కేంద్ర విద్యుత్ శాఖను పునర్వ్యవస్థీకరించాలనే తన ప్రతిపాదనను తెలియజేశారు విద్యుత్ ఎంపిణీ బాధ్యత మాత్రం రాష్ట్ర విద్యుత్‌బోర్డులకే వుంటుంది

కాంగ్రెసు సభ్యులు శ్రీ దర్బార్‌సింగ్ మాట్లాడుతూ దేశంలో-ఇరిగేషన్ సౌకర్యాలు పూర్తిగా లేవని అన్నారు. కేవలం 15 శాతం పొలాలకే రెండవ పంట పండుటానికి వీలుంటున్నదని అన్నారు

నూజివీడు కళాశాలల లెక్చరర్ల నిరసనం

నూజివీడు, జూన్ 24

కృష్ణాజిల్లా నూజివీడు డి. ఎ. ఆర్. కళాశాలకు చెందిన ముగ్గురు లెక్చరర్లు నేడు 48 గంటల నిరాహారదీక్షను వారంభించారు.

రిటైరుమెంటుకు గురికాకుండా తమను తిరిగి తమను చేర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు నిరాహారదీక్షకు ఇంకా మరికొంత లెక్చరర్లు శ్రీయుతులు యస్. వి. సుబ్బారావు కె.వి.యం. మోహన్, ఎ. నరసింహారావులు,

తగినంత పని లేకపోవడంవలన వీరిని రిటైరు చేశామని మేనేజిమెంటు వాదిస్తున్నది.

తమకు తగినంత పనివున్నదని, అయితే గత జనవరిలో జరిగిన సమ్మెలో పాల్గొన్నామనే కారణంతో తమను రిటైరు చేశారని లెక్చరర్లు తెలుపుతున్నారు మరొక ప్రత్యామ్నాయం లేక నిరాహారదీక్షకు పూనుకున్నామని తెలిపారు

ఉభయులూ అమోదయోగ్యమైన మధ్యవర్తి తీర్పుకు తాము సిద్ధంగా వున్నామని లెక్చరర్లు తెలియజేశారు.

గుంటూరు - విజయవాడ మధ్య విమానాశ్రయం

గుంటూరు, జూన్ 25

వాణిజ్యమిక, వాణిజ్య, వ్యవసాయ వనరులు పెరుగుతున్న దృష్ట్యా గుంటూరు, విజయవాడ మధ్యన ఏమాత్రం యిన్ని నెలకొల్పాల్సిన అవసరాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిస్తుందని ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింహారావు మొన్న ఇక్కడ తెలియచేశారు.

రోటరీనగర్ ప్రారంభం

కాకాని గుంటూరుల మధ్య గుడ్డివాడు గ్రామంలో తుపానువంపర్యంగా ఇళ్ళుకోల్పోయిన హరిజనులకు రోటరీక్లబ్బువారు నిర్మించిన 73 ఇళ్ళు హరిజనులకు ఉప ముఖ్యమంత్రి ఎట్టాలిచ్చి రోటరీనగర్ ప్రారంభించారు

శ్రీ సేన్‌గుప్తానం తక్షణం రప్పించండి

శ్రీ కులకర్ణి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 25

ఢాకాలో గృహ నిర్బంధంలోనున్న భారత డిప్యూటి హైకమిషనర్ శ్రీ సేన్‌గుప్తాను గౌరవప్రదంగా వెనుకకు తీసుకరావలసిందిగా నేడు రాజ్యసభలో శ్రీ ఎ. డి. కులకర్ణి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ సేన్‌గుప్తాపట్ల పాకిస్తాన్ అధికారుల అమానుష వైఖరిని ఆయన ఎత్తిచూపారు.

శ్రీ సేన్ గుప్తా, ఇంకా ఇతరులు నిర్బంధిస్తున్న పరిస్థితులపట్ల అనేకమంది సభ్యులు ఆందోళనను వ్యక్తం చేశారు.

నల్లమందు పండించే ప్రాంతాన్ని విస్తరించేదిలేదు

నల్లమందు పండించే ప్రాంతాన్ని విస్తరించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని నేడు లోక్‌సభలో ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ చెప్పారు.

మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో కొన్ని జిల్లాలలో మాత్రమే నల్లమందు పండించబడుతుందని, 1970-71 సంవత్సరంలో నల్లమందు ఎగుమతుల ద్వారా రు 8 కోట్లు, 3 లక్షల 35 వేల రూపాయలు విదేశ మారక ద్రవ్యం సంపాదించబడిందని ఆయన చెప్పారు.

కాలికట్ వద్ద విమానాశ్రయం

కాలికట్ సమీపంలోని కరిపూర్ వద్ద విమానాశ్రయాన్ని నిర్మించేందుకు గానూ పాసులు తయారుచేయబడుతున్నవని నేడు లోక్‌సభలో పౌర విమానయానశాఖ స్టేట్ మంత్రి పరోజిని మహేషి తెలియచేశారు.

శాల్యూట్ వీరులు భువికి వచ్చే సూచన

మాస్కో, జూన్ 25

శాల్యూట్ అంతరిక్ష వేదికలో వుండి ప్రయోగాలు కొనసాగిస్తున్న వ్యోమగాములు త్వరలో భువికి రావచ్చునని సోవియట్ అంతరిక్ష పరిశోధనా వ్యవహారాల కార్యాలయం తెలియజేశారు.

శాల్యూట్ ప్రయోగాల వివరాలను టాస్ వార్తా సంస్థ నేడు తెలిపింది.

"అంతా మామూలుగానే వుంది. మేము బాగా వున్నాం" అని శాల్యూట్ వీరులు భువికి సమాచారం పంపించారు.

వైద్య పరికరాలు

మాస్కో, జూన్ 24

సోవియట్ అంతరిక్షవేదిక శాల్యూట్‌లోని వ్యోమగాముల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నూతన వైద్య పద్ధతులు రూపొందించబడ్డాయి. ఇందుకు అవసరమైన వైద్య పరికరాలను ఆ వేదికలో అమర్చినట్లు ప్రవదా తెలియచేసినట్లు టాస్ ప్రకటించింది

మానవ శరీరంలో జరిగే పరిణామాలను టెలిమీటర్ క్షిపణిలో ఎప్పటికప్పుడు ఎలా తెలుసుకోగలమో అదే విధంగా, అంతరిక్ష వేదికలోఅమర్చిన వైద్యపరికరాలద్వారా మరి వ్యోమగాముల శరీరాలలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోగలమని ప్రావదా తెలియజేసింది గతంలో జరిగిన అంతరిక్ష యాత్రలలో వ్యోమగాముల నాడీస్పందనం, శ్వాస ఏ విధంగా వుందీ అనే విషయాన్ని మాత్రమే తెలుసుకోవడం జరిగింది

అంతరిక్షంలో దీర్ఘకాలం వున్నప్పుడు మానవశరీరంపై ఎటువంటి ప్రభావం కలుగుతుంది అనేది తెలుసుకోడానికే యీ ప్రత్యేక పరికరాలను అమర్చడంలో ఉద్దేశముకూడా తెలియజేసింది.

అశ్వనీ నక్షత్రంపై వ్యోమగాముల పరిశోధనలు

మాస్కో, జూన్ 24

సోవియట్ అంతరిక్ష యాత్రికులు నేడు శాల్యూట్ నౌక నుండి నక్షత్రాల గురించి మరిన్ని వివరములు సేకరించారు పరిశోధనలు జరిపారు.

ప్రధానంగా రెండు నక్షత్రాలపై వారు పరిశోధనలను కేంద్రీకరించారు.

ఆకాశంలో కాంతివంతంగా ప్రకాశించే నక్షత్రాలలో రెండవదైన "అశ్వని" కాంతి హీనంగా ప్రకాశించే మరో నక్షత్రం (తెలా ఆఫ్ ఓఫియుకస్) పైనా పరిశోధనలుసాగాయి.

వ్యోమగాములు కులాసాగా ఉన్నారు వారు వాడిన పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయి. పై నక్షత్రాలను వారు అనేక కోణాలు తీశారు. భూమిపై నక్షత్ర పరిశోధనాలకు ఈ అమూల్యమైన ప్రయోగాలు ఎంతో ఉపయోగపడతాయి.

మాస్కోలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీ అచ్యుత మీనన్

మాస్కో, జూన్ 24

కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని భారత అధికారులు నేడిక్కడ తెలియజేశారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టి ఆతిథ్యానికి రెండు వారాలపాటు ఆయన మాస్కోలో విశ్రాంతి తీసుకున్నారు

శ్రీ మీనన్ మరొక 10 రోజులపాటు మాస్కోలో ఉంటారు. జూలై 7న రాష్ట్ర శాసనసభ ప్రారంభమయ్యే నాటికి ఆయన తిరువనంతపురం వస్తారు.

న్యూట్రిషన్‌కోర్సులు

హైదరాబాదు, జూన్ 25

స్థానిక జాతీయ న్యూట్రిషన్ సంస్థలో భారత, విదేశీ శాస్త్రవేత్తలకు పౌష్టికాహార విధానాలపై కోర్సులు నిర్వహించేందుకు సహాయం చేసే కొత్త కాంట్రాక్టుపైన భారత ప్రభుత్వం ప్రసంత ఆరోగ్యసంస్థ, యునిసెఫ్‌లమధ్య ఒప్పందం కుదిరింది.

ఆర్. ఎస్. ఎస్. పై ఆదాయపు పన్ను

రాజ్యసభలో రెవెన్యూ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 25

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆస్తులపై ఆదాయపు పన్ను కాని. సంపద పన్ను కాని యింతవరకు వేయలేదని నేడు లోక్‌సభలో శ్రీ సత్యపాల్ కపూర్‌కు రెవెన్యూ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ స్పష్టంగా తెలియచేశారు.

ఆర్. ఎస్. ఎస్. ఎంతవరకు పన్నులు చెల్లించవలసివుంటుందనే అంశం పరిశీలనలో వుండగానే, హైకోర్టులో రిట్ దాఖలు చేసి, ఇంజంక్షన్ తెచ్చుకుందని అన్నారు. ఇంజంక్షన్ తొంగిపుచ్చితే చర్యలు తీసుకోబడుతున్నాయని తర్వాత ఆదాయపు పన్ను. సంపద పన్ను నోటీసులద్వారా వసూలుచేయడం జరుగుతుందనీ గణేష్ చెప్పారు.

ప్రముఖ చిత్ర నిర్మాత పి. మల్లిఖార్జునరావుకు పత్నీవియోగం

విజయవాడ, జూన్ 25

మధు పిక్చర్స్, భారతి పిక్చర్స్, భారతి ఇంటర్నేషనల్, జునందివీ పిక్చర్స్ సంస్థల పేరున తెలుగు, హిందీ చిత్రాలు నిర్మించిన ప్రముఖ నిర్మాత శ్రీ పర్వతనేని మల్లిఖార్జునరావు భార్య శ్రీమతి ఇందిరా ప్రభ ఈనెల 24న రాత్రి ఆకస్మాత్తుగా మరణించారు. వీరికి ఒక కుమారుడు గలడు. శ్రీ మల్లిఖార్జునరావు శ్రీ పర్వతనేని భాస్కయ్య కుమారుడు. శ్రీ పర్వతనేని చంద్రశేఖరరావు సోదరుడు.

మంత్రిపదవి దొరికినా వంటపని దుర్లభం!

న్యూఢిల్లీ, జూన్ 24

అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వ్యక్తికి ఒక మంత్రిపదవి దొరకడం అతి సులభం. కాని కనీసం వంటపని కూడా దొరకడం కష్టం అని సిండికేట్ నాయకుడు శ్రీ యస్. యన్. మిశ్రా లోకసభలో అన్నాడు.

మైనారిటీవర్గాలకు కావల్సింది ఉద్యోగ పౌష్టికాలతప్ప రాజకీయమైన ప్రత్యేక కాలిమాలం కాదని హోంవ్యవహారాలపై చర్చలో పాల్గొంటూ ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ - అటవీశాఖ
భద్రాచలం నార్త్ డివిజన్

వేలం నోటీసు

1971-72 CWC కూపులు మరియు 1970-71 వ సంవత్సరపు మిగిలియున్న కూపులు మి. 3-7-1971 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు భద్రాచలం నార్త్ డివిజన్ పారెస్టు ఆఫీసువద్ద జిల్లా పారెస్టు ఆఫీసరు వారిచే బహిరంగముగా వేలము వేయబడును. వేలపు వివరములు, షరతులు భద్రాచలం నార్త్ డివిజన్ పారెస్టు ఆఫీసువారి ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం) జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
భద్రాచలం నార్త్ డివిజన్.

శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాల
నరసరావుపేట

ఈ కళాశాల 1-7-71 న తిరిగి ప్రారంభించబడును

ఇంటర్మీడియట్ జూనియర్ డిగ్రీ మొదటి తరగతిలో ప్రవేశములు, వాటికి సంబంధించిన పరీక్షల ఫలితములు తెలిసినతర్వాత ప్రారంభించబడును.

పూర్తి అడ్రసు, ఏ తరగతిలో చేరగోరినది వివరముగా తెలుపుచు, ఒక రూపాయి మని ఆర్డరు ద్వారా పంపి, దరఖాస్తు ఫారము వివరముల పట్టికను తెప్పించుకొనవచ్చును.

అన్ని సర్టిఫికెట్లు కలవారికే ప్రవేశము కలదు

మనియార్డరు 'ప్రిన్సిపాల్, ఎన్. ఎస్. అండ్ ఎన్. కాలేజి నరసరావుపేట' అడ్రసుకు మాత్రమే పంపవలయును.

పరిమితంగా హాస్టలు వసతి కలదు.

— ప్రిన్సిపాల్

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించబడిన మార్గములలో పాల సేకరణ కేంద్రముల నుండి పాలను రవాణా చేయుటకు పిలువబడిన టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	మార్గము	రామపోను దూరము ఒక ట్రిప్పుకు	ట్రిప్పులు
		కి. మీ.	
1.	కుందేరు-కోలవెన్ను-వీరంకిలాకు	88	2

షరా:- 15½ అ. పొడవు 6 అ. వెడల్పుగల లారీ మాత్రమే ఉపయోగించవలయును.

టెండరు ఫారములు, షెడ్యూలు, ప్లాంటు మేనేజరు, సంయుక్త పాల సరఫరా పథకం విజయవాడ వారి ఆఫీసులో రు. 5-15 పైసలు (అక్షరాల అయిదు రూపాయల ఎనిమిదేసు పైసలు మాత్రము) చెల్లించి పొందవలయును.

టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. మరియు వాటికొరకు చెల్లించబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు ఫారములతోపాటు (1) రు. 1,000-00 లు (అక్షరాల ఒక వెయ్యి రూపాయలు మాత్రము) ప్రభుత్వ అజానాలో రిజిస్ట్రీ డిపాజిట్టు క్రింద జమచేసిన చలాను; (2) పాల్సిసీ సర్టిఫికేటు; (3) ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటును జత పరచవలయును.

టెండరులను ఎట్టి కారణములు తెలుపకయే రద్దు చేయుటకు గాని, అమ్ము గడువును, అందుకొను గడువును, తిరచుటకు నిర్ణయించిన గడువులను గాని, మరల పేరడువందు ప్రకటించకయే పొడిగించుటకు ప్లాంటు మేనేజరు సర్వ హక్కులు కలిగియున్నారు

1. టెండరు ఫారములు అమ్ము గడువు తేదీ 8-7-71.
2. పేరుపేసిన టెండర్లు అందుకొను గడువు తేదీ 9-7-71 సాయంత్రం 2 గంటల వరకు.

లైట్ రూఫ్



ఆస్బెస్టాస్ డోర్యారేకులతో వేసిన విశ్వభారతి విద్యానికేతన్‌వారి హాస్టలు - గుడివాడ

ఉత్పత్తిదారులు:

లైట్ రూఫింగ్స్ లిమిటెడ్, తేనాంపేట, మద్రాసు-18.

(విదేశ సాంకేతిక సంపత్తి గల ఏకైక సంస్థ)

రేకు 1కి పన్నులతో సహా రూ. 4-60 మాత్రమే

ఈ క్రింది ప్రదేశములలో స్టాకు లభించును:

బాలాజీ ఎంటర్ ప్రైజెస్, పెద్దిభొట్లవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2 ★ బాలాజీ ఎంటర్ ప్రైజెస్, పాత పోలీసులైను, లాలాపేట, గుంటూరు-3 ★ శ్రీ వెంకట సత్యనారాయణ ఏజెన్సీస్, పెయిన్‌రోడ్, నరసరావుపేట, బ్రాంచి: చిలకలూరిపేట ★ బాలాజీ ఏజన్సీస్, గంగానమ్మగుడివద్ద, తెనాలి ★ శ్రీ వెంకట కనకదుర్గా ఏజన్సీస్, జి. బి. సి. రోడ్, బాపట్ల ★ శ్రీ వెంకటేశ్వరా ఏజన్సీస్, కేశవస్వామిపేట, ఒంగోలు ★ పి. యతిరాజులుపెట్టి, సంతపేట, నెల్లూరు ★ సిగరంబొట్ల చినవీరయ్య అండ్ కో, నూనెపల్లి, నంద్యాల ★ అనంతపూర్ సిల్క్ కార్పొరేషన్, టి. వి. యస్. ఎదురుగా, అనంతపూరు ★ బాలాజీఅండ్‌కంపెనీ, మునిసిపల్ షాపు నెం. 4, మార్కెట్‌రోడ్, మహబూబ్ నగర్ ★ నేషనల్ కనస్ట్రక్షన్ కంపెనీ, 4-5-403 సుల్తాన్‌బజార్, హైదరాబాదు ★ శ్రీ రామా ఏజన్సీస్, తహశీలుఎదురు, మిరియాలగూడా ★ బాలాజీ అండ్ కంపెనీ, రెబ్బన, ఆదిలాబాదుజిల్లా ★ జాన్ మల్లిఖార్జునుడు సన్సు, కెనాల్‌రోడ్, ఏలూరు ★ శ్రీ సాయి ఏజన్సీస్ అండ్ జనరల్ మర్చంట్సు, లాకువద్ద, పాలకొల్లు ★ బొందాడ బంగార్రాజు అండ్ సన్సు, భీమవరం ★ బాలాజీ అండ్ కంపెనీ, స్టేషన్‌రోడ్ గుడివాడ ★ నవరత్న వీరోజాగు కంపెనీ, ఆంధ్రాబ్యాంకు ఎదురుగా, ఉయ్యూరు ★ బాలాజీ అండ్ కంపెనీ, నటరాజ్ సినిమాహాలు ఎదురుగా, మచిలీపట్నం, త్వరలో: ఇండస్ట్రియల్ ఏజన్సీస్, తిరుపతి, కడప.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

మద్రాసు సిటీ, గోవా, ఆంధ్రప్రదేశ్, మరియు మైసూరు రాష్ట్రములకు

గ్రామ్స్: BALEJ

బాలాజీ అండ్ కంపెనీ

పెద్దిభొట్లవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2.

ఫోన్: 4979

రీజినల్ ఆఫీసులు

23, పీకమ్మారోడ్, అల్వార్‌పేట, మద్రాసు-18. గ్రామ్స్: BALEJ ★ 1017, 4 వ ఫ్లాన్, రాజాజీనగర్, బెంగుళూరు-10. గ్రామ్స్: BALEJ

(స్టాకిస్టులు లేనిచోట్ల కావలిసినవారు పై అడ్రసుకి వ్రాయండి)



విజయవాడ: శ్రీలక్ష్మి
వైజాగ్: ప్రభాత్
రాజమండ్రి: స్వామి
నెల్లూరు: శ్రీరామ్
హైద్రాబాద్: దీపక్

పుష్కలమైన పంటలకు ఫాక్టమ్‌ఫాస్

అన్ని రకముల భూములకు, పైర్లకు, అనుకూలమై తన ఆధిక్యతను నిరూపించుకున్న, అద్భుత సంకీర్ణ ఎరువు. దక్షిణ ప్రాంత రాష్ట్రముల రైతులు విరివిగా వాడు ఎరువు. భారత దేశంలో రసాయన ఎరువుల ఉత్పత్తికే పునాది వేసిన బ్రహ్మాండమైన ప్రప్రథమ ఫాక్ట్ ఎరువుల ఫాక్టరీ ప్రతిష్టను చాటే ఎరువు.

వరి పైరుకు సిఫారసు చేయబడ్డ ఎరువుల మోతాదులు ఎకరాకు కిలోగ్రాములలో

	ఫాక్టమ్‌ఫాస్ 16 : 20	మ్యూరియేట్ ఆఫ్ పొటాష్	యూరియా
వరి:			
(ఎ) అధిక దిగుబడినిచ్చే రకాలు	180	50	58
(బి) దేశవాళీ రకాలు	135	26	12

FACT

ఫాక్ట్ కర్షక బంధు

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్,
ఉద్యోగమండల్ - కేరళ

ఆంధ్రప్రదేశ్ ఏరియా ఆఫీసు: 5-4-5 & 6, 'పదమ్‌విల్లా' జవహర్‌లాల్ నెహ్రూరోడ్, అబిడ్‌సర్కిల్, హైద్రాబాద్-1. (ఎ.పి)
ప్రాంతీయ కార్యాలయాలు: నిజామాబాద్, వరంగల్, హైద్రాబాద్, నెల్లూరు.
సర్కార్లు, మరియు రాయలసీమలకు డిస్ట్రిబ్యూటర్లు: ది మైసూర్ ఫెర్టిలైజర్ కంపెనీ.

aries: EKM. FT. 152. TL



బలం నమ్మండు శ్రీరమణ చిత్రవారి

మట్టిలో మాణిక్యం

దర్శకత్వం: B.V.ప్రసాద్ ఎడిటింగ్: రాజగోపాల్ సంగీతం: సత్యం పాటలు: వేటూరి సుందరరామమూర్తి, సి.నారాయణరెడ్డి సౌండ్ రికార్డిస్ట్: రాజారావు డిస్ట్రిబ్యూటర్స్: శ్రీధరాంధ్ర

SUVARNA.